# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 07 మే, 2026 | పేజీలు :06


## రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




# కొనుగోలులో అలసత్వం వహిస్తే చర్యలు

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లారీలు అందుబాటులో ఉన్నాయని లెక్కలు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో లారీలు అందుబాటులో ఉండటం లేదని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, రెవెన్యూ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తహసీల్దార్లు, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లారీలు సమయానికి అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని క్షేత్రస్థాయిలో తనిఖీలు మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మిల్లులు వద్ద దిగుమతిలో జాప్యం జరుగకుండా సమృద్ధిగా హమాలీలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. లారీలు ఏ ఏ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతున్నారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. టెండర్ లో ఇచ్చిన ప్రకారం లారీలు అందుబాటులో ఉండాలని సహకార, డిఆర్డిఓలు పరిశీలించాలని పర్యవేక్షణ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, రవాణా అధికారి సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబూరావు, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఐనవోలు :** ఐనవోలు మండలం గర్నేపల్లి గ్రామంలో బొడ్రాయి, ధ్వజస్థంభం, కట్టమైసమ్మ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జఫర్ గడ్ మండలం కునూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి ,ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ లయ ఆవరణలో నిర్వహిస్తున్న హోమం కార్యక్రమంలో పాల్గొని పెద్దమ్మ, ఎల్లమ్మ తల్లి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్నేపల్లి గ్రామంలో గ్రామస్తులంతా కలిసి బొడ్రాయి, ధ్వజస్తంభం, కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామంలో అంతర్గత సిసి రోడ్లతో పాటు బొడ్రాయి వద్ద సిసి ఫ్లాట్ ఫామ్ నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తుల కోరిక మేరకు సబ్ స్టేషన్ నుండి పెద్దమ్మ తల్లి ఆలయం వరకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. నెల రోజులలోపు ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి 10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కునూరు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాదని అన్నారు. గ్రామ దేవతల దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు రోజా అశోక్, దేవేంద్ర మల్లారెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

### అధికారులకు కలెక్టర్ ఆదేశం,నర్మెట, తరిగొప్పులలో మొక్కజొన్న కేంద్రాలు



**ప్రజాపక్షం/జనగామ :**తడిసిన ధాన్యం ఈ రోజే మిల్లులకు తరలించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం జనగామ జిల్లాలోని నర్మెట మండలంలోని బొమ్మకూర్‌లో, రఘునాథపల్లి, కంచెనపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి సమీక్ష నిర్వయించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ఉదయం కురసిన వర్షంతో అక్కడక్కడ ధాన్యం తడిసిందన్నారు.ధాన్యం దిగుమతిలో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం దింపుకోవాలని, అధికారులు మిల్లులను పర్యవేక్షించాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రతీ కేంద్రంలో అదనంగా టార్పాలిన్‌ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎఇఒలు ప్రతీ కేంద్రాన్ని విజిట్ చేయాలన్నారు. ధాన్యం కొనుగోల్లు సాఫిగా జరిగేటట్లు చూడాలన్నారు. నర్మెట, తరిగొప్పుల మండలాల రైతుల కోసం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు చేసిన మొక్కజొన్నను నిర్దేశించిన గోదాంలకు తరలించాలన్నారు. సాయంత్రానికితడిసన ధాన్యాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు తరలిస్తున్నట్లు సివిల్ సప్లయ్ డిఎం హతిరామ్ ఒక ప్రకటనతో తెలిపారు.

**నర్మెటలో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ**

జిల్లాలోని నర్మెట మండలం బొమ్మకూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నిర్వాహకుల ద్వారా ధాన్యం కొనుగోళ్లను అడిగి తెలుసుకున్నారు. కాంటా కరెక్ట్‌గా పెట్టాలని, వెంటనే కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు.రిజిస్టర్లుపక్కాగానిర్వయించాలని ఆదేశించా రు.

**బమ్మెర పోతన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి**

పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో చేపడుతున్న పోతన స్మారక మందిరం, కాంస్య విగ్రహం పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మిని కాన్ఫరెన్స్ హాల్‌లో టూరిజం, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి పనులపై అధకారులతో రివ్యూ నిర్వయించారు. 14 కోట్లతో బమ్మెర గ్రామంలో చేపడుతున్న అక్షరాభ్యాసం హాల్, కాంస్య విగ్రహం, కాంఫౌండ్‌వాల్, సమాధి, వాల్ వర్క్, లక్క మాంబట్యాంక్, ఫీల్డ్ చానల్ తదితర పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. 7 రోజుల్లో కన్వెషన్ హబూల్ డిజైన్ పూర్తి చేయాలన్నారు. ఇరిగేషన్ అధికారులు లక్కమాంబ చెరువు దగ్గర మిగిలిపోయిన లైనింగ్ వర్క్‌ని పూర్తి చేయాలన్నారు. ఈ అభివృద్ధి పనుల మీద మళ్లీ 15 రోజుల్లో రివ్యూ ఉంటుందని, స్వయంగా బమ్మెర గ్రామాన్ని సందర్శిస్తానన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ పాండురంగారావు, ఇన్‌చార్జీ టూరిజం అధికార కోదండరాములు, ఇఇ ఇరిగేషన్ ప్రవీణ్, ఆర్ అండ్‌బి డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

# రూ. 76.56 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**ఐదేళ్లలో వరంగల్ రూపు మారిందని మేయర్‌మేయర్ గుండు సుధారాణి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ బల్దియా కౌన్సిల్ సమావేశంలో నగర అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మొత్తం 20 ఎజెండా అంశాలకు ఆమోదం తెలుపుతూ రూ.76. 56 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సమావేశానికి వరంగల్ ఎంపీ డా. కడి యం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే లు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భాంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గత ఐదేళ్లలో రూ.3331 కోట్ల వ్యయంతో వేలాది అభివృద్ధి పనులు చేపట్టామని, స్మార్ట్ సిటీ పథకం ద్వారా రోడ్లు, జంక్షన్లు, చెరువుల సుందరీకరణ వంటి పనులతో నగరానికి కొత్త రూపు వచ్చిందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ వరంగల్ ప్రజల దశాబ్దాల కలగా ఉండగా, దానికి పునాది వేసినట్లు చెప్పారు. తాగునీటి సరఫరా మెరుగుపరచడం, పారిశుద్ధ్యంలో గణనీయ మార్పులు తీసుకురావడం, వరద నివారణకు నాలాల అభివృద్ధి వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో భారీ నిధులు మంజూరై అభివృద్ధి వేగవంతమైందన్నారు. వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత కలిగిన వరంగల్ నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు అవసరమైన నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్, కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులు పురోగమిస్తున్నాయని తెలిపారు. వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్‌ను అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజాసేవే ప్రజాప్రతినిధుల అసలు బాధ్యత అని చెప్పారు. వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. భావోద్వేగంతో కార్పొరేటర్లు గత ఐదేళ్ల సేవలను స్మరించుకుంటూ కార్పొరేటర్లు భావోద్వేగానికి లోనయ్యారు. ప్రజలతో కలిసి పనిచేసిన అనుభవం మధుర జ్ఞాపకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, అదనపు కమిషనర్ చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీలో డైనింగ్ హాల్‌కు శంకుస్థాపన



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తలసీమియా బాధితుల కోసం వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయి కార్యక్రమంలో పాల్గొన్నారు.అదేవిధంగా, రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పరిపాలన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం హనుమకొండ రెడ్ క్రాస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిని రెడ్ క్రాస్ మార్గ్ గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,తలసేమియా బాధితుల కోసం నిర్మించబడుతున్న డైనింగ్ హాల్ శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. డైనింగ్ హాల్‌ను నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్‌కు రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ డైనింగ్ హాల్ నిర్మాణ శంకుస్థాపనలో పాల్గొని, టైలరింగ్ సెంటర్, జనరిక్ మెడికల్ షాప్, రెడ్ క్రాస్ పరిపాలన భవనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ హెచ్. సంధ్యారాణి, బిళ్ళ రమణారెడ్డి, కార్పొరేటర్,రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడ్యమంజుల భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మార్కెటింగ్ శాఖ, కో ఆపరేటివ్ బ్యాంక్ సంయుక్తంగా నియోజకవర్గ ప్రత్యేక అధికారి వేణుగోపాల్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కొనుగోలు కేంద్రాలను గ్రామాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికి 932 మంది రైతుల ద్వారా 91560 బస్తాల మక్కల కొనుగోలు చేసి గోదాములకు తరలించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు మండలంలో 29 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అదనపు ప్రత్యేక అధికారిని స్వర్ణలత, పీఏసీఎస్ చైర్మన్ మైసిరెడ్డి, ఎపీఎస్‌సిఎస్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ ఎండీ రణధీర్, మండల వ్యవసాయ అధికారి మురళి బాబు, విజయ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్లు రమేష్, యాకన్న, సోమేశ్వర్,పాల్గొన్నారు.

## గూడూరు చైతన్యకు డాక్టరేట్

**ప్రజపక్షం/పరకాల :** పరకాల పట్టణానికి చెందిన గూడూరు చైతన్యకు డాక్టరేట్ ప్రధానం చేశారు. గూడూరు చైతన్య ఆంధ్ర ప్రదేశ్‌లోని కెఎల్ఎన్ యూనివర్సిటీలో ఆంగ్ల మాధ్యమంలో పీహెచ్డీని పూర్తి చేశారు. ఆమె భారతీయ, పాశ్చాత్య సాహిత్య విమర్శ అనే అంశంపై పరిశోధన చేశారు. ఆంగ్ల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజా అంబేద్కర్ పర్యవేక్షణలో పిహెచ్డి పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె హన్మకొండ జిల్లాలోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలుగా విధులను నిర్వహిస్తున్నారు. చైతన్యకు డాక్టర్ రావడం పట్ల కుటుంబ సభ్యులు తోటి ఉపాధ్యాయ మిత్రులు అభినందనలు తెలియజేశారు.

## కాంగ్రెస్ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాట్ల రమేష్



**ప్రజాపక్షం/కమలాపూర్:**హన్మకొండ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శిగా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాట్ల రమేష్ ను నియామకం చేశారు. గతంలో కమలాపూర్ ఎంపిపిగా పనిచేసిన అనుభవాన్ని మండలంలో వివిధ వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగిన మాట్ల రమేష్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేయడం వల్ల పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్ మాట్లాడుతూ.... తన నియమాకానికి సహకరించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట రాంరెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వొడితల ప్రణవ్, కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులకు,ప్రతిఒక్కరికిఆయనకృతజ్ఞతలుతెలిపారు.

## హైకోర్టు జోక్యంతో పిఎసిఎస్ పాలకవర్గాలకు పునర్జీవం

**ప్రజా పక్షం / నెక్కొండ :** రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసిన పిఎసిఎస్ పాలకవర్గాల వివాదానికి న్యాయపరమైన పరిష్కారం లభించింది. హైకోర్టు కీలక ఆదేశాల నేపథ్యంలో నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మారం రాము, పాలకవర్గ సభ్యులు తిరిగి తమ బాధ్యతలను స్వీకరించారు. పాలకవర్గాలను రద్దు చేసి అధికారులను ఇన్‌చార్జ్‌లుగా నియమించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేసిన చైర్మన్లు, సభ్యులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో జరిగిన వాదోపవాదాల అనంతరం ప్రభుత్వం జారీ చేసిన నిర్ణయాన్ని హైకోర్టు తప్పుపడుతూ, సంబంధిత జీవోను సస్పెండ్ చేసింది. దీంతో ప్రభుత్వం జారీ చేసిన జీఓ 597ను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. అనంతరం ఫిబ్రవరి 11, 2025న ఎక్స్టెన్షన్ పొందిన పాలకవర్గాలను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు కొనసాగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి ప్రభుత్వం, పిటిషనర్ల తరపు న్యాయవాదులు సమ్మతం తెలపడంతో వివాదానికి ముగింపు పలికింది. తాజా పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా సహకార అధికారి కార్యాలయ ఆదేశాల మేరకు నెక్కొండ పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ మారాం రాము, పాలకవర్గ సభ్యులు బుధవారం హాజరై మళ్లీ పదవీ బాధ్యతలు చేపట్టారు.

## యశోద హాస్పటల్‌లో నెఫ్రాలజీపై అవగాహన సదస్సు



యశోద హాస్పటల్ నెఫ్రాలజిస్టు డాక్టర్ ప్రనీత్రామ్

**ప్రజాపక్షం / హనుమకొండ టౌన్ :** ఆధునిక నెఫ్రాలజీ రంగంలో ఇటీవలి కాలంలో విశేషమైన అభివృద్ధులు చోటుచేసుకున్నాయి.ముఖ్యంగా హీమోడియాఫిల్ట్రేషన్, కంటిన్యూయస్ రీనల్ రీప్లేస్మెంట్ థెరపీ సిఆర్‌ఆర్ టి, కిడ్నీ మార్పిడి,ఎబీఓ అసమాన ట్రాన్స్ప్లాంటేషన్ వంటి విధానాలు చికిత్స ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయి.హీమోడియాఫిల్ట్రేషన్ హేమోడియఫిల్ట్రేషన్ అనేది డయాలిసిస్లో ఒక ఆధునిక విధానం. ఇది సాధారణ హీమోడయాలిసిస్తో పోలిస్తే రక్తంలోని విషపదార్థాలను మరింత సమర్థవంతంగా తొలగిస్తుంది. దీని వల్ల రోగుల ఆరోగ్య స్థితి మెరుగుపడటంతో పాటు, దీర్ఘకాలిక ఫలితాలు కూడా మెరుగవుతాయి. యశోద ఆసుపత్రి, సికింద్రాబాద్లో ఈ సాంకేతికతను అధునాతన పరికరాలతో విజయవంతంగా అమలు చేస్తున్నారు.క్రిటికల్ స్థితిలో ఉన్న రోగుల కోసం సి ఆర్ ఆర్ టి కంటిన్యూయస్ రెనల్ రీప్లేస్మెంట్ థెరపీ ముఖ్యమైన చికిత్సగా అవతరించింది. ముఖ్యంగా ఐసీయూలో ఉన్న రోగులకు ఇది నెమ్మదిగా,నిరంతరంగా డయాలిసిస్ అందిస్తూ రక్తపోటు స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది తీవ్రమైన కిడ్నీ వైఫల్యం ఉన్న రోగుల ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది.కిడ్నీ మార్పిడి రెనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ రంగంలో గణనీయమైన పురోగతి చోటుచేసుకుంది.ఆధునిక ఇమ్యూనోసప్రెసివ్ మందుల వలన ట్రాన్స్ప్లాంట్ విజయశాతం పెరిగి, రోగులకు దీర్ఘకాలికంగా మెరుగైన జీవన ప్రమాణం లభిస్తోంది. అదనంగా ఏబీఓ అసమాన ట్రాన్స్ప్లాంటేషన్ ద్వారా భిన్న రక్తగ్రూప్ ఉన్న దాతలతో కూడా సురక్షితంగా మార్పిడి చేయగలుగుతున్నారు. ఇది అనేక రోగులకు కొత్త ఆశను కలిగిస్తోంది.సికింద్రాబాద్లోని యశోద ఆసుపత్రి ఈ ఆధునిక విధానాలను సమగ్రంగా అమలు చేస్తూ,అనుభవజ్ఞులైన వైద్య బృందంతో అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తోంది.కిడ్నీ ఆరోగ్యం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు ఉన్నవారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే కిడ్నీ వ్యాధులను నియంత్రించడం సాధ్యమవుతుంది. సమయానికి వైద్యులను సంప్రదించడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు.కార్యక్రమాల్లో నరేష్, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు కార్పొరేటర్ శ్రీకారం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ నగరంలోని 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి అభివృద్ధి పనులలో భాగంగా కాలనీ వాసులు చిరకాల వాంఛ అయిన డ్రైనేజీ, రోడ్స్ వేయడానికి గాను కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గోపాల్ రావు,సంతోష్ దాలియా,వేణు,ఆనంద్,బొద్దు రవీంద్రనాథ్, భరత్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మొక్కజొన్నలను కాపాడిన ప్రవీణ్ ధైర్యం

**ప్రజాపక్షం / నెక్కొండ :** మండలం బుధవారం మధ్యాహ్నం పనికర గుట్ట సమీపంలో అకాల మంటలతో ప్రమాదం చోటుచేసుకుంది. రైతులు నిల్వ ఉంచిన మొక్కజొన్న గుట్టల పక్కనే ఉన్న పొలంలో ఆకస్మికంగా మంటలు చెలరేగి క్షణాల్లోనే వ్యాపించాయి. గాలి వేగంతో మంటలు విస్తరించే పరిస్థితి నెలకొనడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ఎస్ఐ మహేందర్ , పోలీసులు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో కలిసి మంటలను అదుపులోకి తీసుకురావడానికి శ్రమించారు. ఇదే సమయంలో చింతనెక్కొండకు చెందిన ప్రవీణ్ తన ధైర్యసాహసాలను ప్రదర్శించాడు. తన వద్ద ఉన్న ట్రాక్టర్ దోజర్‌ను వినియోగించి మంటలు మరింత వ్యాపించకుండా అడ్డుకుని, చాకచక్యంగా అగ్నిని నియంత్రించడంలో కీలక పాత్ర పోషించాడు. ప్రవీణ్ సమయస్ఫూర్తితో చేసిన ప్రయత్నాల వల్ల అక్కడ నిల్వ ఉన్న పెద్ద మొత్తంలో మొక్కజొన్న నిల్వలు అగ్నికి ఆహుతి కావడం తప్పింది. పలువురు రైతులు అతని చర్యలను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై మహేందర్, తహసీల్దార్ రాజ్‌కుమార్‌లు ప్రవీణ్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఇకపోతే, ఇలాంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ముందని ముందుగానే ప్రజాపక్షం హెచ్చరించడం గమనార్హం. తాజాగా జరిగిన ఈ ఘటనతో ఆ హెచ్చరికలు నిజమయ్యాయి. రైతులు ఇకపై మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అప్రమత్తత, సమయస్ఫూర్తి, ధైర్యం ఉంటే ఎంత పెద్ద ప్రమాదాన్నైనా అడ్డుకోవచ్చని బుధవారం పనికర గుట్ట వద్ద జరిగిన ఘటన మరోసారి రుజువు చేసింది. రైతుల కష్టం కాపాడిన ప్రవీణ్ వంటి యువకులు సమాజానికి స్ఫూర్తి.

## రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్‌కు అభినందనల వెల్లువ



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు అకాడమీ చైర్మన్‌గా ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణను నియామకం చేయడం పట్ల పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంగాని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో వెంకట్ నారాయణ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షాలు, విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ శాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## 12న హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి ప్లీనరీ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజలందరి ఉమ్మడి పోరాట వల్ల అమరుల బలిదానాల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షల సాధనకు అడుగులు వెయ్యక పోగా నియంతృత్వ పాలన కొనసాగించిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లు, కమీషన్లు, నోట్లు, ఓట్లు, సీట్లు కేంద్రంగా పాలన సాగిందికేసీఆర్ పాలనలోనేనని, నాడు అప్రజాస్వామిక చర్యలను నిరంతరం ప్రశ్నిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజా ఉద్యమ నిర్మాణంలో తెలంగాణ జన సమితి కీలకపాత్ర పోషించిందని అన్నారు.నిరుద్యోగం, బీసీ రిజర్వేషన్ల పెంపు, విద్యా, వైద్యం ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక అంశాలపై నిరంతర పోరాటం కొనసాగిస్తున్నదని అన్నారు.తాము ఉద్యమ ఆకాంక్షల సాధన దిశగా సాగుతామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆ పార్టీకి మద్దతు ఇచ్చి గెలుపులో భాగం అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఆ వైపుగా కృషి చేయడం లేదన్నారు. ఈ పరిస్థితిలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ మొదలగు వాటిపై విస్తృత చర్యలు నిర్వహిస్తూ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో ప్రజలను సంఘటితం చేస్తూ టీజేఎస్ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ ప్రయాణంలో భాగంగా గతాన్ని సమక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకునేందుకు మే 12వ తారీకు న హైదరాబాద్ ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ ప్లీనరీని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిల్ల రాజేంద్రప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావీద్,రాష్ట్ర నాయకులు బోన గాని రవీందర్, చిర్ర శ్రవణ్, కుమార్, మహమ్మద్ సందాని, సాంబరాతి మల్లేశం, రాధా కిషన్, వెలిశాల రాజేష్, శివకుమార్,విద్యార్థి నాయకుడు తరుణ్ తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# వ్యవసాయంలో మార్పులకు తొలిమెట్టుగా పంటల మార్పు




**ప్రజాపక్షం/హనుమకొండ:** వ్యవసాయ రంగంలో మార్పులకు తొలిమెట్టుగా పంటలు మార్పిడి ఉండాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా ఘనంగా జరిగింది. రైతు ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రైతులు వేలాదిగా తరలివచ్చారు. మెగా రైతు మేళా సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డగా రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో సమగ్ర మార్పులు అవసరమని, పంటల మార్పిడి ద్వారా రైతులు లాభదాయక సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు. రాష్ట్రంలో వరి, పత్తి పంటలపై అధిక ఆధారపడటం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశముందని, ఉద్యాన మరియు వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లాలని అన్నారు. కోతుల బెడదతో అనేక భూములు పొడవుతున్నాయని, చిన్న రైతులకు ఫెన్సింగ్ సబ్సిడీ ప్రతిపాదనను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు.ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మరింత లాభం కలుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు పరిచయం చేయడానికి మెగా రైతు మేళా వేదికగా నిలిచిందని అన్నారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడాలని రైతులకు సూచించారు.రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వరి, పత్తి, మొక్కజొన్న పంటలపైనే ఆధారపడకుండా పప్పుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటలను సాగు చేయాలని కోరారు. నాణ్యమైన విత్తనాలు, శాస్త్రవేత్తల సూచనల మేరకు సాగు చేయడం ద్వారా దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మెగా రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి, రైతులతో మాట్లాడి పంటలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ఆధునిక పద్ధతులపై రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఉద్యాన అధికారి అనసూయ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పాపయ్యపల్లిలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో భక్తాంజనేయ దేవస్థానం నుండి. ఆంజనేయ స్వామి మహా శోభాయాత్ర (నగర సంకీర్తన). అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామంలోని హనుమాన్ మాలాధార భక్తులు ఉదయం నాలుగు గంటలకు లేచి పూజా కార్యక్రమం చేసుకొని నగర సంకీర్తన ప్రారంభించారు జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ పురవీధులు తిరుగుతూ రామనామం స్మరించుకుంటూ తిరుగుతుంటే గ్రామ మహిళలు హనుమాన్ భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామమంతటా రామనామం మారుమోగిందని అనంతరం భక్తులు గ్రామం సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని. గ్రామంలో పసిడి పంటలు సమృద్ధిగా పండాలని. ఆ భగవంతున్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆంజనేయ స్వామి భక్తులు గురుస్వాములు కన్యసాములు గ్రామస్తులు మహిళలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడిగా సజ్జనపు స్వామి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా 25వ వార్డుకు చెందిన సజ్జనపు స్వామి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశం నిర్వహించగా ఈ సందర్భంగా పాలకవర్గం నూతన కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా గతంలో 25 వ వార్డు నుండి కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవంతో జనరల్ కేటగిరిలో సజ్జనపు స్వామిని కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. నాపై నమ్మకం ఉంచి నాకు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, చైర్మన్, వైస్ చైర్మన్ బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, పాలకవర్గ కౌన్సిలర్లు అందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. సమావేశం సందర్భంగా నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన వరంగల్ నగరాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యమైందని, ఇందుకు అవసరమైన నిధులు కూడా మంజూరయ్యాయని స్పష్టం చేశారు. నగరాభివృద్ధిలో భాగంగా ఎయిర్‌పోర్ట్, కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. శానిటేషన్, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై జిడబ్ల్యూఎంసీ ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పిస్తున్నారని చెప్పారు.“మంచి పరిపాలన, మంచిమాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అధికారం శాశ్వతం కాదు, కానీ మంచి పేరు మాత్రం ఎప్పటికీ నిలిచిపోతుంది” అని ఎంపీ డా. కడియం కావ్య వ్యాఖ్యానించారు.వరంగల్ నగరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పేర్కొంటూ, ప్రసిద్ధ వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన మరిన్ని నిధులు, ప్రాజెక్టుల కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రానికి రావాల్సిన హక్కుల నిధులను సాధించడంలో కేంద్రాన్ని పదేపదే కోరుతున్నామని చెప్పారు.ప్రజాసేవ చేయడానికి అధికారమే ఒక్కటే మార్గం కాదని, ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ సేవ చేయాలని పిలుపునిచ్చారు కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాతలను పట్టించుకోని పాలకులు

సిపిఎం జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు

**ప్రజాపక్షం / నర్సంపేట :** గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో మక్కలు కంటాలు కాక పోవడం వల్ల ముక్కలు పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నదాతలను పాలకులు పట్టించుకోవడం లేదని సిపిఎం జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో మక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రబీ సీజన్ లో వరంగల్ జిల్లాలో లక్షా ఇరువది ఐదు వేల ఎకరాల్లో మక్కాజొన్న పంటను రైతాంగం సాగుచేశారని పండిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ముందుచూపు లేకపోవడం వల్ల రైతులు మార్కెట్ కు మక్కలు తీసుకు వచ్చి కాంటకాక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, కంటా అయిన తరువాత కూడా లోడింగ్ అయ్యేవరకు రైతులను బాధ్యులను చేయడం దారుణమన్నారు. ఈ రబీ సీజన్లో ఎకరాకు నలుబది క్వింటాళ్లకు పైగా దిగుబడులు వచ్చాయని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎకరాకు 26క్వింటాలు మాత్రమే కొనుగోలు దారులకు తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి రైతులకు ఎదురవుతున్నాయని, పండిన పంట మొత్తం మార్కెట్లో ఉన్న ముక్కలను వెంటనే కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, పార్టీ జిల్లా కమిటీ స భ్యులు, నర్సంపేట 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, నాయకులు మోగులోజు శారద, మలహల్ రావు, ఉండ్రతి వెంకన్న, గజ్జెలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి కో ఆప్షన్ సభ్యులు సహకరించాలి




ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో మున్సిపల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కోఆప్షన్ ఎన్నికల్లో జనరల్ కేటగిరీ కోఆప్షన్ సభ్యుడిగా సజ్జనపు స్వామి, మహిళా కేటగిరీలో శ్రీమతి చల్లా రేణుక, మైనారిటీ జనరల్ కేటగిరీలో ఎం.డి అబ్దుల్ హఫీజ్, మైనారిటీ మహిళా కేటగిరీలో ఎం.డి మిన్హాజ్ ఎన్నికయ్యారు. ముందుగా మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకొని అనంతరం మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య కో ఆప్షన్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అంకితభావం, నిబద్ధతతో పని చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డిసిసి ప్రెసిడెంట్ బట్టు కరుణాకర మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామా, బల్క్ భూ సమస్యలు తదితర అంశాలపై అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతీలో అందిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. అలాగే సాదాబైనామల సమస్యలను కూడా జాప్యం చేయకుండా పరిష్కరించాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు నోటీసులు అందించి సత్వరం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పలు మండలాల్లో ఉన్న బల్క్ ల్యాండ్ సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ బాలకృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి కుసుమ కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ జనగణనలో బిసి కులగణన చేయకుంటే పోరాటాలు ఉధృతం

**ప్రజాపక్షం / వరంగల్ :** ప్రస్తుతం దేశంలో నిర్వహించ తలపెట్టిన జనగణనలో కులగణన జరుపకపోతే పోరాటాలు ఉధృతమవుతాయని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బ్రిటిష్ పాలనలో 1931లో జరిగిన జనగణనలో కుల గణన జరిగిందని నాటి నుండి ఇప్పటి వరకు కులగణన జరగకపోవడం వల్ల ఓబిసి కులాలకు చెందిన జనాభాలో సగభాగానికి పైగా ప్రజలు సామాజిక ఆర్థిక రాజకీయ సాంఘిక విద్య వైద్య వాణిజ్య అన్ని రంగాల్లో అత్యంత వెనకబాటుకు అన్యాయాలకు గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దేశ జనగణనలో కుల గణన జరగాలని దేశవ్యాప్తంగా జరిగిన బిసి ఉద్యమాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వము అంగీకరించి, గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించినప్పటికీ ఇప్పుడు జరుపుతున్న జనగణనలో ఓబిసి కాలం లేకపోవడం బిసిలను మభ్యపెట్టి మోసగించడమేనన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిసినని పదే పదే చెప్పుకుంటూ బిసిలను మోసం చేయడం 75 కోట్ల మంది బిసిల ప్రయోజనాలను గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రధాన మంత్రి ఈనెల 10న తెలంగాణ రాష్ట్ర పర్యటన వచ్చే లోపే ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేసి రావాలని లేనిచో బిసిల నిరసనను ఎదుర్కోక తప్పదన్నారు. కులగణన , చట్టసభలలో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు ,మహిళా రిజర్వేషన్లలో బిసి సబ్ కోటా సాధించేవరకు బిసిలంతా రాజకీయాలకతీతంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాట స్ఫూర్తితో ఎలాంటి త్యాగాల కైనా సరే సిద్ధపడి సమైక్యంగా పోరాడాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

# రోగులను చిరునవ్వుతో బతికించగల సత్తా నర్సులకే ఉంది

## జాతీయ నర్సుల దినోత్సవాం నర్సులకు ఘనంగా సన్మానం

### రాష్ట్ర అధ్యక్షుడు పార్నింది రామయ్య

**ప్రజాపక్షం/గూడూరు:**రోగులకు చీటీలు ఇచ్చి మందులు సప్లై చేస్తూ బాగోగులు చూసేవారే కాదు చిరునవ్వుతో వారి ప్రాణాలను సైతం నిలబెట్టుగలిగే సత్తా నర్సులలో ఉందని సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షుడు పార్నింది రామయ్య అన్నారు.గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పార్నింది రామయ్య మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ల వెంకన్న కలిసి నర్సులను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పార్నింది రామయ్య ముఖ్య అతిథిగా హాజరై నర్సులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ నర్సులు రోగులకు కేవలం చికిత్స అందించడం మాత్రమే కాకుండా వారికి మనోధైర్యం నింపే మహత్తర సేవ చేస్తారని అన్నారు.ఎలాంటి పరిస్థితుల్లోనైనా ముందుండి సేవలు అందిస్తూ బాధలో ఉన్న వారికి ఓ చిన్న మాట చిరునవ్వుతో ఆశ నింపగలిగే వారు కాపాడే నిజమైన దువతలుగా నర్సులను అభివర్ణించారు. సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యా అవకాశాలు కల్పించడం వల్లే నేడు మహిలలు ప్రజాసేవలో ముందుండి సేవలందిస్తున్నారని పేర్కోన్నారు.సంబంధం లేని వ్యక్తులకు ప్రాణాలను కాపాడుతూ కుల మత భేదాలు లేకుండా సేవలందించే నర్సులు సమాజానికి ప్రాణదాలని అన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫిసర్ డాక్టర్ చిరంజీవి హెడ్ నర్సు బి ఇందిరా స్టాఫ్ నర్సు సుజయ ఎండి సమీనా చంద్రకళ ఎం అనురాధ మాధవి పాల్గోన్నారు.



# దీర్ఘకాల సమస్యల పరిశ్కారానికి కుల సంఘాల జేపీసీ ఏర్పాటు

**ప్రజాపక్షం/కాటారం:**కుల వివక్షతో దీర్ఘకాలంగా సాగుతున్న సమస్యల పరిశ్కారానికి కుల సంఘాల జేపీసీ ఏర్పాటు చేస్తున్నామని ప్రజా సంఘాల నాయకులు అజ్మీరా పూల్ సింగ్,పీక కిరణ్,రామగిరి రాజు,సడవలి రావు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఆర్అండ బి గెస్ట్ హౌజ్ ఆవరణలో పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ నెల 7న కుల సంఘాల జేపీసీ ఏర్పాటు చేస్తున్నామని జిల్లాలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలు శాశ్వతంగా పరిశ్కరించేందుకు జేపీసీ పని చేస్తుందని అన్నారు.ఇటీవల దేశంలో ప్రజలపై దాడులు పెరగడం,కుల వివక్ష ఘటనలు చోటు చేసుకోవడం,పోలీసు కేసులు అక్రమంగా నమోదౌతుండడం వంటి అంశాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.అదే కాకుండా కాంట్రాక్టర్లు భవన,రోగ్ల నిర్మాణంలో జాప్యం చేయడం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను కే వేదికపై చర్చించి సమిష్టిగా ప్రభుత్వానికి వినిపించేందుకు జేసి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.జేపీసీ నిర్మాణంలో అన్ని కుల సంఘాలు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పిఏసిఎస్ పాలక వర్గాల కొనసాగింపు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాత పాలక వర్గాలను కొనసగిస్తున్నట్లు మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు బుధవారం తిరిగి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.కొంత కాలం క్రితం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల కాల పరిమితి ముగియడంతో ప్రత్యేక అధికారుల తో కొనసాగించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాలక వర్గం బాధ్యతలు తీసుకున్నట్లు రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని తెలిపారు.రైతులు సమస్యలను తమ దృష్టికి తీసుకోస్తే వెంటను పరిశ్రించే దిశగా కృషిచేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ఈ నెల 10న హైదారాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ నున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ జనాగ్రహ సభను విజయవంతం చేయాలని అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, ఈ నెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే జనాగ్రహ సభను విజయవంతం చేయాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిందని, ఇది దేశవ్యాప్తంగా ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని తెలిపారు.అలాగే పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో మొన్న వెలువడిన ఫలితాల్లో కూడా ఘన విజయం సాధించామని, అదే ఉత్సాహంతో తెలంగాణలో కూడా త్వరలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా హైదరాబాద్‌కు రావడం జరుగుతుందని, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తెలంగాణలో అధికారంలో లేకపోయినా రాష్ట్రానికి సుమారు 7 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి వస్తున్నారని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం సిగ్గుచేటని, దేశంలోని మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెంపల్లి పాపన్న, జన్నె మొగిలి, రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, ఆరో వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, జిల్లా ఉపా ధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి, వెలిశాల సత్యవతి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ పాల్గొన్నారు.




# మండలంలో సేవాలాల్ ఆలయ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/మంగపేట :**ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలో జిల్లా సేవాలాల్ ఆలయ కమిటీ కార్యదర్శి లు అజ్మీర రాజు భూక్య కుమార్ నాయక్ ఆధ్వర్యంలో మంగపేట మండల కమిటీ ఎన్నుకున్నారు. సేవాలాల్ ఆలయ మండల అధ్యక్షులుగా భూక్య రవి, ప్రధాన కార్యదర్శిగా లావుడియా ఉమేష్ ఉపాధ్యక్షులుగా భూక్య యాకుబ్ నాయక్ కోశాధికారిగా బాదావత్ శ్రీహరి ప్రచార కార్యదర్శిగా భూక్య రాజేష్ నాయక్ సలహాదారుగా గుగులోత్ నరేష్ నాయక్, గౌరవ అధ్యక్షులుగా పోరిక సమ్మయ్య, గుగులోతు రాజు, కార్యవర్గ సభ్యులుగా భూక్య రతన్ సింగ్, భూక్య సదర్ లాల్, భూక్య సంపత్, అజ్మీర రంజిత్ కుమార్, ఇస్లావత్ రాజు, భూక్య దేవేందర్, గుగులోతు రాము, అజ్మీర సామే , గుగులోతు గణేష్, అజ్మీర రాజేందర్, పోరిక కిషన్, ఇస్లావత్ శివ గుగులోత్ చందల్ గుగులోత్ శ్రీను, బానోతు రమేష్, భూక్య శివచ భూక్య తరుణ్ , ఇస్లావత్ రాముడు, గుగులోత్ శ్రీను, ఇస్లావత్ నాగరాజు, గుగులోత్ సాయికుమార్, పోరిక విక్రమ్, పోరిక గౌతమ్, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ మన బంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం మండల కమిటీ ముందుండి నడుస్తుందని చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని కలుపుకొని సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కోసం పట్టుదలతో శ్రమించి ఆలయ నిర్మాణం కోసం కృషి చేస్తామని కమిటీ సభ్యులు అన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**అకాల వర్షంతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని బిజెపి మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్,నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం మండలకేంద్రంలో ఐకేపి కేంద్రాన్ని చెరువులో నిర్వహించి రైతులను నష్టాల పాలు చేసారని ఈ సంవత్సరం కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తే కళాశాల ప్రాంగణం వర్షానికి వరద వెళ్లడానికి అవకాశం లేనందున ధాన్యం తడిసిందని అన్నారు.అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు.వెంటనే నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ధాన్యం నిలువలు ఉన్న చోట నిర్లక్ష్యం చేస్తున్నారని ఇ బ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవల ంభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బి జేపి మాజీ మండల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి లింగంపెల్లి వంశి, వార్డు సభ్యుడు సొన్నారి శ్యాం,నాయకులు కన్నెబోయిన ఐలయ్య, వెంకటేష్, జోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు




**ప్రజాపక్షం/రామాయంపేట:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు అన్నారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోబాగంగా బుదవారం మార్కెట్ కమిటి ఆవరణలో ఏర్పాటు చేసిన రైతు వారోత్సవాల సమావేశానికి హాజరైన చైర్మెన్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని స్పష్టం చేస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని చైర్మెన్ పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో దాన్యం కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడొద్దన్నారు. బ్యాంకు మేనేజర్ శ్వేత మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ఇచ్చే సహకార రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహకార బ్యాంకుల్లో లాభదాయకమైన పొదుపు అధికవడ్డీతో పాటు భద్రతతో కూడుకున్నదన్నారు. రైతులు వ్యవసాయ రుణాలను తప్పని సరిగా రిన్యూవల్ చేసుకోవాలన్నారు. 13వందల మందికి 11 కోట్ల రుణాలు, దీర్ఘకాలిక రుణాలు 250 మంది రైతులకు 3కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయాధికారి ప్రవీణ్ మాట్లాడుతూ రైతులు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు వర్తిస్తాయన్నారు. కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో చైర్మెన్‌లు బాపురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్, దేవుని రంజిత్, దాకి శ్యామల స్వామితో పాటు ఏడిఏ సోమలింగారెడ్డి, ఏఓలు భరత్, శ్రీనివాస్, సొసైటి సీఈవోలు పుట్టి నర్సింలు, శోభారాణి, నాయకులు చింతల స్వామి, మోబిన్ పాల్గొన్నారు.

# మల్లూరులో వైభవంగా వసంతోత్సవం



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు హేమచల కొండల్లో వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయిన శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి చెంచు లక్ష్మి , ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం మల్లూరు ఏప్రిల్ 27 నుండి మే 6 వరకు జరుగు బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు బుదవారం ఉదయం 10గంటలకు వసంతోత్సవం కార్యక్రమం నిర్వహించిన భద్రాచలం సీతా రామ చంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు అమరవాది మూరళీకృష్ణమా చార్యుల బృందం ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మెన్ ఎర్రం గారి సురేష్ కమిటీ సభ్యులు దేవస్థానం అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బాదె చంద్రం

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్‌గా బాదె చంద్రం బుదవారం బాధ్యతలు స్వీకరించారు. గత పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కోర్టులో వేయడంతో కోర్టు ఆదేశాల మేరకు తిరిగి పాత పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని ప్రకటించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గాన్ని సొసైటీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సుదాకర్‌రెడ్డి, పోచమ్మల ఐలయ్య, సీఈవో పుట్టి నర్సింలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి దర్శించుకున్నారు. బుధవారం వారు ఏడుపాయల క్షేత్రానికి చేరుకోగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట బోర్డు సభ్యులు వందన గౌడ్, చందన వచన్ కుమార్, బండి అపర్ణ, ప్రేమలత అగర్వాల్, ఆలయ, రెవెన్యూ, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యువత వైపే అధిష్టానం చూపు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కమిటీల రద్దుతో మండల స్థాయిలో కొత్త అధ్యక్షుల ఎంపికపై రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. మండలంలో పార్టీ బాధ్యతలు ఎవరికి దక్కుతాయన్న అంశంపై నాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మండల అధ్యక్షత రేసులో వంగపల్లి రామరాజు గౌడ్, జొన్నగోని సుదర్శన్ గౌడ్, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, ముక్కెర బుచ్చిరాజు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ ప్రాధాన్యం ఇవ్వొచ్చన్న చర్చ సాగుతోంది. ఇక యువ నాయకత్వానికే పెద్ద పీట వేయాలనే ఆలోచనతో అధిష్టానం ముందుకు వెళ్తోందని పార్టీ వర్గాలలో ప్రచారం జరుగుతుంది. యువత మద్దతు పార్టీకి బలంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండలంలో తనదైన ఆయనకు ఎదురొడ్డి నిలిచే నాయకత్వం ప్రస్తుతం కనిపించడం లేదన్న చర్చ కూడా నాయకులలో కొనసాగుతుంది. అధ్యక్ష పదవి ఎవరికి దక్కనుందన్న అంశంపై పార్టీ శ్రేణులలో ఉత్కంఠ నెలకొంది.

## కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో ఎట్టకేలకు సిద్దిపేటకు దక్కిన ప్రాధాన్యత



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ నామినేటేడ్ ఫెడరేషన్ చైర్మన్ పోస్టుల్లో ఎట్టకేలకు సిద్దిపేట జిల్లా తగిన ప్రాధాన్యత దక్కింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నామినేటేడ్ పదవుల కోసం సిద్దిపేట జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు కళ్లలో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన నామినేటేడ్ పోస్టుల్లో పద్మశాలి సహకార సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన గూడురు శ్రీనివాస్ దక్కింది. అలాగే మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరాం చక్రవర్తికి లభించింది2011 నుండి 2014 వరకు సిద్దిపేట వ్యవసాయ కమిటి చైర్మన్‌గా పనిచేశారు. గత పదేండ్లుగా టిపిసిసి చేనేత విభాగం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి.మంత్రులు దామోదర రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్‌లతో సన్నిహితంగా ఉన్నారు. కొత్తగా ప్రకటించిన నామినేషన్ పదవుల్లో పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ప పదవి గూడురు శ్రీనివాస్‌ను వరించటంతో కాంగ్రెస్ నేతలోల హర్షం వ్యక్తమవుతుంది.

**మున్నూరుకాపు కోఆపరేటివ్ చైర్మన్‌గా శ్రీరాం చక్రవర్తి**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన బొమ్మ శ్రీరాం చక్రవర్తిగా మున్నూరుకాపు కోఆపరేటివ్ కార్పొరేషన్ పదవి వరించింది. మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు కుమారుడైన బొమ్మ శ్రీరాం విద్యార్థిదశలోనే ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్‌లో ముఖ్య భూమికను నిర్వహించారు. గత ఎన్నికల్లో బిజెపి నుండి పోటీ చేసి ఎన్నికల ఆనంతరం తిరిగి సొంత గూటికి కాంగ్రెస్‌కు చేరుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో అత్యంత సన్నిహితునిగా గుర్తింపు పొందారు. బొమ్మ శ్రీరాంకు మున్నూరుకాపు కోఆపరేటివ్ కార్పొరేషన్‌గా వరించటంతో హుస్నాబాద్ కాంగ్రెస్‌లో హర్షం వ్యక్తమవుతుంది. సిద్దిపేట జిల్లా నామినేటేడ్ కార్పొరేషన్ పదవులు దక్కటంపై కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిరుపేదలకు 3.10 లక్షల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసిలు పంపిణీ



**ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట :** ఆపదలో నిరుపేదల కుటుంబాలకి అండగా నిలువడమే కాకుండా వారి వైద్యం కోసం అన్ని రకాలుగా భరోసా కల్పిస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్ అన్నారు. ధూల్మిట్ట మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరుపేదలు పలు అనారోగ్య సమస్యలతో వైద్యానికి పెద్ద మొత్తంలో కర్చులు కావడంతో తీవ్ర బ్బందికి గురౌతున్నారని స్థానిక నాయకుల అభ్యర్ధనతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్‌ను సంప్రదించగా వెంటనె స్పందించిన కిరణ్ గౌడ్ వారి గురించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభకర్ గౌడ్, ఎంపి చామల కిరణ్ కుమార్ తో పాటుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి, నాచగోని లక్ష్మి నరహరి ఊపిరితిత్తుల సమస్యతో బాదపడుతుండగా చికిత్సకు 2లక్షల రూపాయల విలువైన మమంజూరు చేయించగా, బెక్కల్ గ్రామానికి చెందిన నిరుపేదలకు 1లక్ష 10వేల రూపాయల విలువైన సిఎంఇరఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్ బుధవారం స్థానిక సర్పంచ్ గునుకుల లీలా జగన్‌మోహన్ రెడ్డితో పాటుగా నాయకులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయం అని అన్నారు. ఈ సందర్బంగా లబ్ధిదారులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్‌తో పాటుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభకర్ గౌడ్‌కు, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగపురి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్**



**ప్రజాపక్షం/రామాయంపేట:** ప్రదానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 10వ తేదిన రాష్టానికి రానున్న నేపథ్యంలో చేపట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుదవారం రామాయంపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మోదీ సభ జిల్లా ఇంచార్జ్ మురళీదర్‌గౌడ్, రాష్ట కౌన్సిల్ సభ్యులు రాగిరాములుతో కలిసి మాట్లాడారు. మూడవసారి ప్రదానిగా భాద్యతలు చేపట్టిన తొలిసారి నరేంద్రమోదీ రాష్టానికి వస్తున్నారని ఈపర్యటనను పురస్కరించుకొని జనసమీకరణ చేస్తున్నట్లు వారు తెలిపారు. కాంగ్రేస్ ప్రభుత్వంపై వారు తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాద్యపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్‌రెడ్డి, కౌన్సిలర్ శంకర్‌గౌడ్, అక్కన్నపేట సర్పంచు బక్కయ్యగారి యాదగిరి, నాయకులు చింతల శేఖర్, అనిల్, పబ్బ సత్యనారాయణ గుప్తా, అనంతలక్ష్మి రమణ, లావణ్య, దోమకొండ రాములు, లక్ష్మణ్, యువమోర్చా నాయకులు పోచమ్మల కన్నయ్య, నాగరాజు, సంతోష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ బాలమణికి, వినతి పత్రం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని, నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, గ్రామస్తులు, జనగామ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు, బుధవారం, మున్సిపల్ కౌన్సిల్ సమావేశం, నిర్వహిస్తుండగా, జనగామ మున్సిపల్ చైర్మన్ కడప నుంచి బాలమణిని వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ, మండలంలోని నెల్లూరుట్ల గ్రామంలోని గల, గత శతాబ్దాలుగా, చెరువులోనికి, జనగామ పట్టణంలోని డ్రైనేజీ వాటర్ రావడం వలన, రైతులకు, తీవ్ర నష్టం జరుగుతుందని, మెడికల్ వేస్టేజ్, చిరు వ్యాపారుల, వ్యర్థాలను చెరువులో వేయడం వల్ల, చెరువుకు చుట్టుపక్కల ఉన్న, ఆర్టీసీ కాలనీ, శ్రీనివాస నగర్ కాలనీ, ఒడ్డెర కాలనీవాసులు, తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని వారు తెలిపారు. ఈ చెరువులోనికి, పట్టణంలోని డ్రైనేజీ నీరును, పక్కకు మళ్లించి, చెరువులో ఉన్న మురికి వాటర్ ను, ఫిల్టర్లతో శుద్ధిచేసి, చేయగలనని వారు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి స్పందించి, అధికారులతో చర్చించి పనులు జరిగేలా ప్రయత్నిస్తానని వారు తెలిపారు. ఉప సర్పంచ్, దామెర కావ్య ప్రభాకర్, బత్తిని అశోక్ కుమార్ గౌడ్, స్టాండింగ్ కమిటీ చైర్మన్, గుర్రం బాలరాజు, గ్రామ ప్రజలు జగ్గం ఆనంద్, కొత్తకొండ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు గర్జనకు బచ్చన్నపేట నుండి వరంగల్ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తెలంగాణలో రైతు సమస్యలపై పోరాటమే లక్ష్యంగా వరంగల్‌లో జరిగే రైతు సంగ్రామ సభను విజయవంతం చేసేందుకు మండలం నుండి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కదిలి వెళ్లారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపుమేరకు సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అద్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డిల ఆధ్వర్యంలో వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎండీ ఫిరోజ్, ఆరె రవి, నాయకులు రాజు, అజీమ్, హరి ప్రసాద్, ఉప సర్పంచ్ రాజు, వినయ్, కుమారస్వామి, తిరుమల్ రెడ్డి, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రైతు సంగ్రామ సదస్సు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని బిఆర్ఎస్ నాయకులు వరంగల్ లో జరిగే రైతు సంగ్రామ సదస్సు, బయలుదేరగా, నెల్లుట్ల బైపాస్ రోడ్డు వద్ద, వాహనాలు తరలి వెళ్లే సందర్భంగా, మండల కన్వీనర్ చౌదరపల్లి శేఖర్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, రైతులను ఇబ్బందుల గురిచేసి వ్యవస్థ మన రాష్ట్రంలో నెలకొన్న అని వారు అన్నారు. రైతులకు అండగా, పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘం సదస్సు నిర్వహించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ మండల అధ్యక్షులు ఏదునూరి వీరన్న, నాయకురాలు, లింగాల సింధుజ, గ్రామ శాఖ అధ్యక్షులు, కేమిడి యాదగిరి, నాయకులు, అంతగల్ల రామచందర్, ఉడుగుల భాగ్యలక్ష్మి , బాల్నే సత్యనారాయణ, బండ్రు సత్తయ్య, వేముల శ్రీనివాస్, నాగిడి నర్సిరెడ్డి, పటేల్ గూడెం మాజీ సర్పంచ్ కదురు సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు - సిపిఐ



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత జిల్లా వ్యాప్తంగా రైతులు ఎక్కడికక్కడ రహదారులు దిగ్భందనం చేయాలని, జిల్లా కలెక్టర్, అధికారుల నిర్లక్ష్యం నశించాలని లారీ కాంట్రాక్టర్స్‌తో కుమ్మక్కైన సివిల్ సప్లై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీపీఐ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు కావాలనే రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కావున ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని, గత సంవత్సరం మాదిరిగానే నిర్వహించాలని జిల్లా వ్యాప్తంగా లారీలు రానట్లయితే రైతులు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరించడానికి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న, కార్యదర్శి సోమయ్య, జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, ఎల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి చంద్రయ్య, రైతులు రాములు, వెంకన్న, అబ్బాస్, ఐలయ్య, రమేష్, పాల్గొన్నారు.

## ఝాన్సి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని నిర్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మేడ మల్లయ్య, మేడ కుమార్, సతీష్, ప్రశాంత్‌లు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఆకర్షితులై నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని, భవిష్యత్తులో కూడా ఎక్కువమంది కాంగ్రెస్‌లో చేరుతారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, నాయకులు గణేష్, దయాకర్ రెడ్డి, నాగేష్, విద్యాసాగర్, సోమన్న, మారబోయిన సోమన్న, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

ప్రజాపక్షం/కొడకండ్ల: కరెంటు పని చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్‌ఐ చింత రాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెరువు ముందు తండాలో మంగళవారం కరెంటు పనులు జరుగుతుండగా ఈ పనుల కోసం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలానికి చెందిన జయరాం తండా నివాసి బానోతు వెంకన్న (24) ప్రవీణ్, సునీల్‌తో కలిసి అక్కడికి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో ధరావత శంకర్ ఇంటి కరెంటు స్తంబం షిఫ్ట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ వైర్ తగలడంతో వెంకన్న అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనపై మృతుని తండా సోమన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాకు తరలిన రైతులు

ప్రజాపక్షం/కాళేశ్వరం:హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాలో పాల్గొనేందుకు మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామానికి చెందిన పలువురు రైతులు బుధవారం తరలి వెళ్లారు.మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తరలివెళ్ళిన వారిలో కమటం రాజన్న, వినోద, నళి, శంకరయ్య, మల్లయ్య, బొంద్యాలు తదితర రైతులు ఉన్నారు.

## రైతన్నకు కన్నీరు మిగిల్చిన అకాలవర్షం

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో మంగళవారం రాత్రి గాలివాన భీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నిల్వ చేసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. రేయనక, పగలనక ఆరుగాలం శ్రమించి పండించిన రైతన్నకు అకాలవర్షం నష్టం కలిగించి కన్నీరు మిగిల్చింది. తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అచ్చంపేట్‌లో.. చలివేంద్రం ఏర్పాటు

గొప్ప మనస్సు చాటుకున్న సైమన్

ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్ మం దలం అచ్చంపేట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రా యల్ కలర్ వరల్డ్ వాల్ డిజైనింగ్ స్టూడియో యజమాని సైమన్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన తన స్వంత దబ్బులు వెచ్చించి జాతరకు వచ్చే భక్తులకు, ప్రజలకు వారి సొక ర్యార్థం మినరల్ వాటర్‌ను చలివేంద్రం ద్వారా అందజేశారు. కుస్తీపోటీల్లో మల్ల యోధులకు నగదు బహుమతులు అందజేయడం పట్ల ప్రజలు ఆయన సేవలకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. గ్రామాల్లో యువకులు ఇలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాభివృద్ధికి కృషిచేసిన రోజున గ్రామాలు ఎంతో బాగుపడతాయని పలువురు అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన జెఏసి నాయకులు

ప్రజాపక్షం/ మావల: ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన జగదీశ్వర్ గౌడ్‌ను బుధవారం తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయనకు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్, జిల్లా ఇంచార్జి మోతె భరీకరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాందాస్, జిల్లా కోశాధికారి



లింగంపల్లి ప్రసన్న కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి గంగాధర్, పట్టణ అధ్యక్షుడు జెల్ల మహేందర్ పాల్గొన్నారు.

## అన్నదాన సత్రంపై రాజకీయ కుట్ర

మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

ప్రజాపక్షం/కాగజ్ నగర్: పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్న నిత్య అన్నదాన సత్రాన్ని రాజకీయ కక్షతో అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆరోపించారు. బుధవారం కాగజ్ నగర్ పట్టణంలోని అన్నదాన సత్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ అధికారులు అకస్మాత్తుగా నోటీసులు జారీ చేసి ఏడు రోజుల్లోగా సత్రం ఖాళీ చేయాలని ఆదేశించడం వెనుక రాజకీయ కుట్ర ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 800 గజాల స్థలాన్ని లీజుకు ఇస్తే అదే స్థలంలో సత్రం నిర్వహిస్తున్నామని, 1600 గజాలు ఆక్రమించామన్న ఆరోపణలు అసత్యమని స్పష్టం చేశారు. ఒక్క గజం భూమి కూడా ఆక్రమించలేదని, ప్రజల సమక్షంలోనే కొలతలు వేసి చూపిస్తామని



చెప్పారు. సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వనమల రాము, సిపి విద్యావతి, వలి, రవి, వసీం, నాయకులు సిపి రాజ్ కుమార్, నియాజ్ బాబా, అంబాల ఓదెలు, కొంగ సత్యనారాయణ పాల్గొన్నారు.

## తాటిగూడ, సాలేగూడ గ్రామాల్లో అదనపు కలెక్టర్ పర్యటన

ప్రజాపక్షం/కాసిపేట: మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర్ రావు బుధవారం కాసిపేట మండలంలోని తాటిగూడ, సాలేగూడ గ్రామాల్లో పర్యటించారు. తాటిగూడ గ్రామపంచాయతీని ఆకస్మికంగా సందర్శించి రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులను సమీక్షించారు. గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం అమలు తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్, శుభకార్యాల్లో స్టీల్, అల్యూమినియం వస్తువులను వినియోగిస్తుండటంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సర్పంచ్, కార్యదర్శిని అభినందించారు. అనంతరం సాలేగూడ గొండ్వానా పంచాయతీ రాయి సెంటర్‌ను సందర్శించగా గ్రామస్తులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాయి సెంటర్ నిర్వహణ విధానాలు, ఉపాధి హామీ పనులపై గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను



అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై గ్రామస్తులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీల్, ఎంపిడిఓ సత్యనారాయణ సింగ్, ఎంపిఓ షేక్ సప్దర్ అలీ, సర్పంచులు మడావి వెంకటేష్, తమ్మినేడి విజయలక్ష్మి, కార్యదర్శులు మౌనిక, శ్యామ్ శేఖర్ పాల్గొన్నారు.

## ఎస్‌సి కార్పొరేషన్ రుణాలకు అభ్యర్థుల ఎంపిక

ప్రజాపక్షం/మందమర్రి: మందమర్రి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ ద్వారా లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు అభ్యర్థుల స్వయం ఉపాధి ప్రణాళికలను, ఆర్థిక స్థితిగతులను సమగ్రంగా పరిశీలించారు. ఎంపికైన వారికి తక్కువ వడ్డీతో కూడిన రుణాలు, సబ్సిడీలు అందించి ఆర్థికంగా చేయూతనివ్వడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగాన్ని తగ్గించి, స్వయం ఉపాధి ప్రోత్సహించేందుకు ఈ ప్రక్రియ కార్యక్రమంలో ఎస్‌బిఐ క్యాతనపల్లి, యాపల్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, యుబిఐ మేనేజర్లు, ఎంపిఓ, షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక నిల్వలు సీజ్

ప్రజాపక్షం/రెబ్బన: రెబ్బన మండలం రాంపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ అధికారులు బుధవారం సీజ్ చేశారు. తహసీల్దార్ సూర్యప్రకాష్ ఆదేశాల మేరకు ఆర్‌ఐ సొమ్య, జిపిఓ రవి ఘటనా స్థలానికి చేరుకొని ఇసుక కుప్పలను పరిశీలించారు. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను నిల్వ చేసినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన



ప్రజాపక్షం/ నేరడిగొండ: తర్నం గ్రామంలో బుధవారం నిర్వహించిన పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలు కలిసిమెలసి ఉండడానికి ఆధ్యాత్మికత దోహదపడుతుందని, గ్రామ దేవతల కరుణతో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీలో.. నీటి సమస్య తీర్చిన సర్పంచ్



ప్రజాపక్షం/ తలమడుగు: మండలంలోని దేవాపూర్ గ్రామం ఎస్సీ కాలనీలో నెలకొన్న నీటి సమస్యను సర్పంచ్ పోరండ్ల సంతోష్ పరిష్కరించారు. కాలనీలో నీటి ఎద్దడి ఉండడంతో స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే స్పందించి వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారు. కాలనీ వాసులు సర్పంచ్‌కు, గ్రామ పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ మేకల శ్రీరాములు, బీజేవైఎం మండల అధ్యక్షుడు దతాజీ కిరణ్, బర్ల వెంకటి, రేగుల మోహన్, నక్క లింగన్న, అనుప పెద్ద ఆశన్న, దేవల్ల స్వామి, మార్కం రజేష్, మార్కం శంకర్ పాల్గొన్నారు.

## రైతు వారోత్సవాలను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్: జిల్లాలో ఈ నెల 9వరకు నిర్వహించే రైతు వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజర్షి షా కోరారు. బుధవారం హస్నాపూర్ రైతు వేదికలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతికతను, డ్రోన్ల వినియోగాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో లాభాలు పొందవచ్చని తెలిపారు. అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి సలహాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, సర్పంచ్ లింగారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/మావల: ఈ నెల 10న సికింద్రాబాద్‌లో నిర్వహించే ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన గోడలపై రాతలు రాసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధి కోసం ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్తు మారాలంటే బీజేపీతోనే సాధ్యమని తెలిపారు. ఈ సభకు మహిళలు, యువత, రైతులు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శైలజ, నాయకులు జోగు రవి, హనుమాన్లు, దనేష్ మాటోలియా, శివ పాల్గొన్నారు.